ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.03.2026 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఖతార్ లోని ఇంధన మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు.
2. అయోధ్య - వృందావన్‌లోని రామకృష్ణ మిషన్ సేవాశ్రమంలో నంద్ కిషోర్ సోమనీ ఆంకాలజీ బ్లాక్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభిస్తారు.
3. పిల్లలను చిన్న వయసులోనే సరైన మార్గంలో పెంచడం ద్వారా వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దవచ్చని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు.
4. పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM-AMIR QATAR**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న ఖతార్ అమీర్ - షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో టెలిఫోన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అమీర్‌కు, ఖతార్ ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో భారత్ ఖతార్‌కు అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఖతార్‌లో ఉన్న భారతీయులకు అందిస్తున్న సంరక్షణ, మద్దతుకు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలని మోదీ ఆకాంక్షించారు.

NSD

## PREZ - VRINDAVAN

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తరప్రదేశ్‌లోని వృందావన్‌లో ప్రేమ్ మందిర్, ఇస్కాన్ ఆలయాలను సందర్శించి, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం, రాష్ట్రపతి అయోధ్యలోని శ్రీ రామజన్మభూమి మందిరాన్ని సందర్శించారు. ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాలలో దర్శనం, హారతి నిర్వహించడమే కాకుండా, శ్రీ రామ యంత్ర స్థాపన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... దేశం సమగ్ర సమాజ నిర్మాణం, అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. 2047 నాటికి దేశం ఈ లక్ష్యాలను సాధిస్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**BYTE - DROUPADI MURMU**

ఈరోజు, వృందావన్‌లోని రామకృష్ణ మిషన్ సేవాశ్రమంలో నంద్ కిషోర్ సోమనీ ఆంకాలజీ బ్లాక్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఒడియా బాబా ఆశ్రమం, దావనల్ కుండ్, నీబ్ కరోరి బాబా సమాధిని సందర్శించి నివాళులర్పిస్తారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా వృందావన్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

NSD

## GOYAL- DELEGATES

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బ్రిటన్ పార్లమెంటు సభ్యుల బృందంతో సమావేశమయ్యారు. బ్రిటన్ బృందానికి ఎంపీ లియామ్ బైర్న్ నాయకత్వం వహించారు. సుస్థిర ఆర్థికాభివృద్ధి, ఆవిష్కరణలపై భారత్-బ్రిటన్ సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడంపై వారు చర్చించారు. ఈ భాగస్వామ్యం రెండు దేశాలకు కొత్త అవకాశాలను కల్పిస్తుందని మంత్రి గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, అమెరికన్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా అసోసియేషన్ అధ్యక్షుడు సాల్వటోర్ అనస్తాసి నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో కూడా మంత్రి సమావేశమయ్యారు.

NSD

## PM- IGNCA

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న న్యూఢిల్లీలో ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ ట్రస్టీలతో సమావేశమయ్యారు. దేశంలోని వైవిధ్యభరితమైన సంస్కృతిని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి సంబంధించిన వివిధ అంశాలపై వారు చర్చించారు. భారతీయ సంస్కృతిని ప్రజలకు చేరువ చేసే క్రమంలో డిజిటల్, క్షేత్రస్థాయి కార్యక్రమాల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ఎలా పెంచాలనే దానిపై దృష్టి సారించారు. దేశ ఘనమైన వారసత్వాన్ని పరిరక్షించడంలో, ప్రోత్సహించడంలో కళాకారులు, విద్వాంసులకు అవసరమైన మద్దతును అందించడంపై చర్చలు జరిగాయి.

NSD

## VP - ADDRESS

న్యూఢిల్లీలోని ఒక పాఠశాల స్వర్ణోత్సవ భవనాన్ని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి... పిల్లలను చిన్న వయసులోనే సరైన మార్గంలో పెంచడం ద్వారా వారిని బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజానికి వారు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని అన్నారు. పాఠశాల విజయంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కృషిని అభినందించారు.

NSD

## MEA- BRIEFING

గల్ఫ్ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడుల పట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడులను "తీవ్ర కలత కలిగించేవి" గా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అభివర్ణించారు. ఇప్పటికే అనిశ్చితంగా ఉన్న ప్రపంచ ఇంధన రంగాన్ని ఈ దాడులు మరింత అస్థిరపరిచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటువంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, వీటిని వెంటనే నిలిపివేయాలని అన్నారు. షిప్పింగ్ మార్గాలపై ప్రభావం పడటంతో ఇంధన సరఫరా ప్రధాన ఆందోళనగా

మారిందని పేర్కొన్నారు. దేశీయంగా ఎల్పిజి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పశ్చిమాసియా పరిస్థితులపై ప్రపంచ దేశాల నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అలాగే బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు వంటి పొరుగు దేశాలు ఇంధన సహాయాన్ని కోరినట్లు జైస్వాల్ తెలిపారు.

**Byte- Randhir Jaiswal**

ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకుని, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఇటువంటి అమానవీయ దాడులను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. పాకిస్థాన్‌కు రహస్యంగా అణు వ్యాప్తి చేసిన చరిత్ర ఉందని, వారి రహస్య అణు కార్యకలాపాల వల్ల ప్రపంచానికే ముప్పు పొంచి ఉందన్నారు.

**Byte- Randhir Jaiswal**

హోర్ముజ్ జలసంధిలో ఉన్న భారతీయ నావికుల గురించి మాట్లాడుతూ... ప్రపంచ వాణిజ్య షిప్పింగ్‌లో 90 శాతం మంది భారతీయ నావికులు సేవలందిస్తున్నారని జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిలో 22 భారతీయ నౌకలు, 611 మంది నావికులు ఉన్నారని, వారి భద్రతపై ఆయా కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ఇరాన్‌లో వైద్య విద్య అభ్యసిస్తున్న కాశ్మీరీ విద్యార్థినులు సహా పెద్ద సంఖ్యలో ఉన్న భారతీయ విద్యార్థులను ఆదుకోవడానికి భారత్ శాయశక్తులా ప్రయత్నిస్తోందని జైస్వాల్ తెలిపారు.

NSD

**KERALA-CONGRESS CANDIDATE LIST**

కేరళలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో 37 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.ఎస్. శివకుమార్ అరువిక్కర నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. శబరినాథన్ నెమమ్ నియోజకవర్గం నుండి బరిలోకి దిగుతున్నారు.

NSD

**IMD**

ఢిల్లీతో పాటు నోయిడా, ఘజియాబాద్, గ్రేటర్ నోయిడా ప్రాంతాల్లో గత రాత్రి ఉరుములతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షం కురిసింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

NSD

**PM-AMIR QATAR**

Prime Minister Narendra Modi held a telephonic conversation with the Amir of Qatar, Sheikh Tamim bin Hamad Al Thani yesterday and conveyed Eid greetings to him and the people of Qatar. In a social media post, Prime Minister said that he reiterated India stands in solidarity with Qatar and strongly condemns the attacks on the region's energy infrastructure. He expressed gratitude for the care and support provided to the Indian community and hoped for peace and stability to prevail in the region. Mr Modi added that both India and Qatar stand for safe and free navigation through the Strait of Hormuz.

**CB/AMAN/0346**

**PM- IGNCA**

Prime Minister Narendra Modi met Trustees of Indira Gandhi National Centre for the Arts and discussed various aspects relating to further popularising nation's diverse culture in New Delhi yesterday. In a social media post, Mr Modi said, they also explored ways to bring more people into this journey, strengthen outreach through digital and grassroots initiatives and support artists and scholars in preserving and promoting country's rich heritage.

**GAURAV EP-I 19.03.2026**

**GOYAL- DELEGATES**

Commerce and Industry Minister Piyush Goyal today met delegations of UK Members of Parliament led by MP and Chairman of the UK Parliamentary Business and Trade Select Committee Liam Byrne. In a social media post, Mr Goyal said they discussed on advancing India-UK relations,

with a focus on economic growth, sustainable development, and innovation. He expressed hope that this partnership will unlock new opportunities for both the nations**.** In another meeting**,** Mr Goyal met the delegation of the American Intellectual Property Law Association led by its President Salvatore Anastasi. He said that they discussed about advancing India’s IP laws, fostering global alignment, promoting innovation, and enhancing ease of doing business to further strengthen nation’s global competitiveness.

**VP - ADDRESS**

Vice-President CP Radhakrishnan today emphasised the importance of early education, stressing that it is important to catch them young and shape them into responsible and capable individuals. He said this while inaugurating the Golden Jubilee Building of a school in New Delhi. Addressing the gathering, Mr. Radhakrishnan said that good individuals build a good society, which builds a great nation. Underscoring the vital role of educators, the Vice-President said that teachers are instrumental in shaping the character and confidence of students, and their contribution to society is invaluable. He also commended the dedication and efforts of the school’s teachers and staff, describing them as the foundation of the institution’s success.

**<><>SUPARNA/NITIKA/2055 HRS**

**GAURAV EP I 19.3.26**

**PREZ - VRINDAVAN**

President Droupadi Murmu today visited Prem Mandir and ISKCON Temple in Vrindavan, Uttar Pradesh and performed Aarti. Uttar Pradesh Governor Anandiben Patel also attended the Aarti. The President is on a three day visit to Uttar Pradesh from today. In the morning, President Murmu visited Shri Ram Janmbhoomi Mandir at Ayodhya. She performed Darshan and Aarti at various places within the Ram Janambhoomi Mandir and participated in the Shri Ram Yantra Sthapana event. Speaking on the occasion, the President said that the country is progressing towards the creation of an inclusive society and a developed nation. She expressed confidence that, with the blessings of Lord Ram, the country will achieve these goals by the 2047.

**(Byte - Droupadi Murmu)**

The President will inaugurate the Nand Kishor Somani Oncology Block of Ramakrishna Mission Sevashram at Vrindavan tomorrow. She is also

scheduled to visit Udiya Baba Ashram and Davanal Kund. President Murmu will also visit the Samadhi of Neeb Karori Baba in Vrindavan and pay floral tributes. Security has been tightened in the temple town in view of the President's visit.

**SHUKLA MP-I 20.03.2026**

**MEA- BRIEFING**

India has expressed concern at the recent attacks on energy installations across the Gulf region, terming them deeply disturbing. In response to media queries regarding attacks against energy infrastructure in the Gulf region, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, the attacks risk further destabilising an already uncertain global energy scenario. Mr Jaiswal said that such attacks are unacceptable and need to cease. Briefing media in New Delhi, External Affairs Ministry spokesperson said that energy supply remains a major concern, with shipping routes also being impacted. He said, LPG availability is under watch, adding that the government is prioritising domestic consumers while actively working to diversify energy sources. Mr. Jaiswal said, global leaders are in constant touch over the evolving situation in West Asia, and India has clearly conveyed its position on the issue. He added that energy assistance has been sought by neighbouring countries including Bangladesh, Sri Lanka and the Maldives.

**Byte- Randhir Jaiswal**

Talking about the Pakistani air strikes in Afghanistan, Mr Jaiswal said that India condemns such barbaric strikes which target civilian infrastructure and cause a lot of misery to people. Talking about US Director of National Intelligence Tulsi Gabbard's statement on Pakistan, the spokesperson said that Pakistan has a history of clandestine nuclear proliferation. He said, Pakistan poses a threat to the world because of their clandestine nuclear operations.

**Byte - Randhir Jaiswal**

On seafarers in the Strait of Hormuz, Mr Jaiswal stated that India has a large community of seafarers, and 90 percent of Indian seafaring community workers serve global commercial shipping. He said, India has 22 ships in the Strait of Hormuz with 611 seafarers. He assured that India is in touch with their companies and several seafarers have also come back.

**Byte - Randhir Jaiswal**

On students stranded in Iran, Mr Jaiswal informed that there are a large number of students, including girls from Kashmir, who are studying medical education in Iran. He said, India is trying its best to help them. He stressed that all Indian nationals who desire to cross Iran's land border must first get in touch with Indian embassy in Iran so that the process is smooth. He expressed hope that over the next few days, all of them will be coming back home. On Chabahar port, Mr Jaiswal said, US side has given guidance extending the conditional sanctions waiver for Chabahar Port until 26th of April. He said, the government remains engaged with all concerned in order to address the implications of these developments. Replying to a query on six Ukrainians and one American citizen detained by NIA, the spokesperson said, it is a legal matter and relevant government agencies are investigating it. He said, they have received a consular access request and these will be addressed keeping in mind the legal requirements that are involved in the case.

**KERALA-CONGRESS CANDIDATE LIST**

Congress Party has announced its second list of candidates for the upcoming Assembly Elections in Keralam, fielding 37 candidates. The party has fielded senior Congress leader V S Sivakumar from Aruvikkara constituency, while former MLA K S Sabarinadhan will contest from Nemom. The list also includes Sandeep Varier from Trikaripur Constituency, Mohammad Shiyas from Kochi, Nattakom Suresh from Ettumanoor, and State Youth Congress Secretary Abin Varkey from Aranmula constituency. Earlier, the party had fielded 55 candidates for the upcoming Assembly Elections. Polls for Assembly Elections in Kerala are scheduled for 9th of next month while counting of votes will take place on 4th of May.

**CB/VISHNU/0353**